ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 29.11.2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాయ్‌పూర్ లో జరుగుతున్న పోలీస్ డైరెక్టర్ జనరల్స్, ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు అధ్యక్షత వహిస్తారు.

2. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాలను పురస్కరించుకుని ప్రభుత్వం రేపు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

3. ప్రసార భారతి DD ఫ్రీ డిష్ ప్లాట్‌ఫామ్‌పై ప్రాంతీయ భాషల చానళ్లను ప్రసారం చేయనున్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

4. దిట్వా తుఫాను ఆదివారం తెల్లవారుజామున ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు సమీపంలోని నైరుతి బంగాళాఖాతం చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

------------------------

**PM-RAIPUR**

ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న పోలీస్ డైరెక్టర్ జనరల్స్, ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న సాయంత్రం రాయ్‌పూర్ చేరుకున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశం నిన్న నవా రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రారంభమైంది.

ఈ రోజు, రేపు, జరగనున్న ఈ సదస్సులో వివిధ సమావేశాలకు ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, హోంశాఖ సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి పోలీస్ డైరెక్టర్ జనరల్ కేంద్ర పోలీసు సంస్థల అధిపతులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. "వికసిత్ భారత్, భద్రతా ప్రమాణాలు" అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం సదస్సు జరుగుతోంది.

ఈ సందర్భంగా వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద వ్యతిరేకత, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి కీలకమైన జాతీయ భద్రతా అంశాలపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. ఈ సమావేశంలో ప్రధానమంత్రి రాష్ట్రపతి విశిష్ట సేవ పోలీసు పతకాన్ని కూడా ప్రదానం చేస్తారు.

**NSD**

-------------------------

**PM-GOA**

గోవాలో ఎంతో చరిత్ర కలిగిన కాంకోనా సమీపంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ్ పర్తగలి జీవోత్తం మఠం మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతూనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ పవిత్ర పఠం భక్తిని సేవతో, సంప్రదాయాన్ని సంక్షేమంతో అందంగా అనుసంధానిస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న గోవాలో సార్ధ పంచశతమానోత్సవంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. చారిత్రాత్మకమైన 77 అడుగుల ప్రభు శ్రీరాముని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే కొత్త రామాయణ థీమ్ పార్క్ గార్డెన్, శ్రీరాముడికి అంకితం చేసిన 10,000 చదరపు అడుగుల మ్యూజియంను ప్రారంభించారు. నీటి సంరక్షణ, చెట్ల పెంపకం, పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడం, దేశాన్ని అన్వేషించడం, సహజ వ్యవసాయం, ఆరోగ్యకరమైన జీవనం, యోగా, క్రీడలు, పేదలకు సహాయం చేయడం అనే తొమ్మిది సంకల్పాలను భక్తులు పాటించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి ప్రత్యేక పోస్టల్ స్టాంపు, స్మారక నాణెంను కూడా విడుదల చేశారు. డిసెంబర్ 7 వరకు జరిగే ఈ ల్యాండ్‌మార్క్ మహోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా భక్తులు హాజరయ్యారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ హాజరయ్యారు.

**NSD**

-------------------------

**GOVT - ALL PARTY**

సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాలను పురస్కరించుకుని ప్రభుత్వం రేపు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటులోని ఉభయ సభల రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో, లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు సజావుగా జరిగేలా చూసేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతుంది. వచ్చే నెల 1 నుండి డిసెంబర్ 19 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో అనేక ముఖ్యమైన చట్టాల ఆమోదం కోసం చర్చను చేపట్టనున్నారు.

ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాలను సజావుగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఉభయ సభల కార్యకలాపాల్లో పూర్తిగా పాల్గొని, సహకరించాలని శక్తివంతమైన పార్లమెంటరీ వ్యవస్థను సృష్టించడంలో సహాయపడాలని రిజిజు అన్ని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

**NSD**

-------------------------

**VICE PREZ-PARLIAMENT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పార్లమెంట్ హౌస్‌లో గృహనిర్మాణం పట్టణ వ్యవహారాలు,

విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్, సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశంలోని పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, స్థిరమైన విద్యుత్ సరఫరాను అందించడం లక్ష్యంగా ఉన్న ప్రధాన కార్యక్రమాలు, విజయాలను అధికారులు ఉప రాష్ట్రపతికి వివరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (PMAY-U), స్మార్ట్ సిటీస్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్, అమృత్ వంటి కీలక ప్రధాన కార్యక్రమాల పురోగతిని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరించింది.

**NSD**

-------------------------

**INDIA GERMANY**

సరిహద్దు ఉగ్రవాదాన్ని భారత్, జర్మనీ నిర్ద్వంద్వంగా ఖండించాయి. నిన్న న్యూఢిల్లీలో జరిగిన భారత్-జర్మనీ ఉగ్రవాద నిరోధకంపై జాయింట్ వర్కింగ్ గ్రూప్ 10వ సమావేశంలో, జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఇరుపక్షాలు తీవ్రంగా ఖండించాయి. న్యూఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద సంఘటనను భారత్, జర్మనీ కూడా ఖండించాయి.

ఉగ్రవాద వ్యతిరేక విధానాలు, ఉగ్రవాదంపై పోరాటంలో ముఖ్యమైన అంశాల పై కూడా వారు చర్చించారు. ఆన్‌లైన్‌లో జరిగే తీవ్రవాదాన్ని నిరోధించడం, ఉగ్రవాద ప్రయోజనాల కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను దుర్వినియోగం చేయడం, ఉగ్రవాదానికి అందే నిధులను నివారించడం వంటి  సవాళ్లుపై కూడా చర్చించారు.

**NSD**

-------------------------

**PRASAR BHARTI- FREE DISH**

ప్రసార భారతి DD ఫ్రీ డిష్ ప్లాట్‌ఫామ్‌పై ఒక పైలట్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీని ద్వారా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన MPEG-4 స్ట్రీమ్‌లలో ప్రజాదరణ కలిగిన ప్రాంతీయ భాషా ఛానళ్లను ప్రసారం చేయనున్నారు. ప్రజలకు పూర్తిగా

అందుబాటులో లేని, ప్రసార ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాలకు ఈ చానళ్లను చేరువ చేసేందుకు ప్రాంతీయ భాషల కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ చర్య తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కన్నడ, తమిళం, తెలుగు, మలయాళం, బంగ్లా, అస్సామీ, ఒడియా భాషలలోని ప్రాంతీయ ఛానెళ్లకు ప్రస్తుతం వచ్చే ఏడాది మార్చి 31 వరకు స్లాట్‌లు ఉచితంగా కేటాయించబడతాయి. ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడానికి, దేశవ్యాప్తంగా సమాన మీడియా అందుబాటును విస్తరించడానికి ఈ పథకం గట్టి కృషి చేస్తుందని ప్రసార భారతి తెలిపింది.

**NSD**

-------------------------

**EVE. IMD- WEATHER**

దిట్వా తుఫాను శ్రీలంక తీరం ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతం మీదుగా ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణించి ఆదివారం తెల్లవారుజామున ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి దానికి ఆనుకుని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు సమీపంలోని నైరుతి బంగాళాఖాతం తీరం చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫాను నేపథ్యంలో మత్స్యకారులు వచ్చే నెల 1వ తేదీ వరకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్, శ్రీలంక తీరప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లరాదని IMD సీనియర్ శాస్త్రవేత్త జెనామణి సూచించారు.

**NSD**

-------------------------

**IFFI-CLOSING CEREMONY**

56వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం నిన్న ముగిసింది. తొమ్మిది రోజులు పాటు ఈ చలనచిత్రోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ ఈ వేడుకకు ఫెస్టివల్ డైరెక్టర్ శేఖర్ కపూర్ తో కలిసి

హాజరయ్యారు. ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ పీకాక్ అవార్డు, సిల్వర్ పీకాక్ అవార్డు ICFT-UNESCO గాంధీ పతకాన్ని చిత్రాలకు ప్రదానం చేశారు. IFFI 2025లో 81 దేశాల నుండి 240 కి పైగా చిత్రాలు ప్రదర్శించారు.

**NSD**

-------------------------

**REV GDP DATA**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో దేశ స్థూల దేశీయోత్పత్తి (GDP) 8.2 శాతంగా నమోదైంది. తయారీ, ద్వితీయ, తృతీయ రంగాలలో మెరుగైన పని తీరు కారణంగా ఈ వృద్ధి సాధ్యపడింది.

**NSD**

-------------------------

**BS :: CR EP-I**
**28.11.2025**

**PM-RAIPUR**

Prime Minister Narendra Modi arrived in Raipur this evening to participate in the All India Conference of Directors General and Inspectors General of Police being held in Chhattisgarh. The three-day conference commenced today at the Indian Institute of Management in Nawa Raipur.

The Prime Minister will preside over various sessions of the conference scheduled on the 29th and 30th of November.

Union Home Minister Amit Shah, National Security Advisor Ajit Doval, Ministers of State for Home, Directors General of Police from various States and Union Territories, and heads of Central Police Organisations are attending the conference.

This year’s theme is “Viksit Bharat: Security Dimensions”.

During the deliberations, wide-ranging discussions are being held on key national security issues, including Left-Wing Extremism, counter-terrorism , disaster management, women’s safety, and the use of forensic science and Artificial Intelligence in policing.

The Prime Minister will also present the President’s Police Medal for Distinguished Service during the conference.

**VIKALP SHUKLA/RAIPUR/ MAIL/2012**

**BS :: LAXMI** **EP-I**
**28.11.2025**
**PM-GOA**

The Math, though deeply rooted in history, continues to evolve with changing times. It beautifully connects devotion with service and tradition with welfare. This sacred institution stands as a living example of how spirituality provides stability, balance, and strong values to society, said Prime Minister Narendra Modi in Goa today. He was addressing a huge crowd of devotees at Sardha Panchashatamanotsav (पंचशत मनोत्सव) of Shree Samsthan Gokarn Partagali Jeevottam Math near Cancona.

Historic, 77-foot bronze statue of Prabhu Shri Ram was unveiled today. Also a new Ramayana Theme Park Garden and a 10,000 square foot museum dedicated to Lord Ram, were inaugurated.

The Math has braved difficult periods of invasions and social upheaval, yet emerged stronger, preserving humanity and culture. At every stage, it has used its resources for the welfare of the people. The spirit of service remains its true identity, PM added.

The Prime Minister called upon devotees to adopt nine resolutions: water conservation, tree plantation, cleanliness, supporting local products, exploring the nation, natural farming, healthy living, yoga and sports, and helping the poor.

He also praised Goa for its high per capita income and significant contribution to tourism and the pharmaceutical sector, calling it a model for sustainable development.

The PM also released a special postal stamp and a commemorative coin. Devotees from across the globe were present for the landmark Mahotsav, which continues until December 7th. Governor of Goa Pusapati Ashok Gajapathi Raju and Chief Minister Dr Pramod Sawant were present on this occasion.

Math is witnessing its most ambitious development in centuries. Over 600 newly designed residential rooms, guest blocks, family accommodations and scholar spaces are now ready for year-round use. A

completely upgraded riverfront, expanded campus layout, and improved facilities have been executed with inputs from architects, engineers and community leaders.

The Math has also taken up large-scale spiritual initiatives, including the chanting of 550 crore Rama Nama japa, drawing thousands of devotees annually. Established in 1475 Partagali Math in South Goa, the spiritual seat of the Gokarna Partagali Jeevottam Samsthan, is entering a historic phase of renewal.

**<>Mahesh Chopade/PANAJI/MAIL/2110 HRS.**

**BS EP I**

**28.11.25**

**VICE PREZ-PARLIAMENT**

Vice President CP Radhakrishnan today met Housing and Urban Affairs and Power Minister Manohar Lal, and senior officials at Parliament House. During the interaction, the Vice President was briefed on major initiatives, policy interventions, and achievements aimed at strengthening country's urban infrastructure and ensuring a reliable and sustainable power supply.

Ministry of Housing and Urban Affairs highlighted progress under key flagship missions including Pradhan Mantri Awas Yojana-Urban (PMAY-U), Smart Cities Mission, Swachh Bharat Mission-Urban, and AMRUT. They outlined the ongoing efforts to expand affordable housing, upgrade urban services, and promote sustainable and resilient urban development. The Ministry of Power also presented an overview of country's power-sector performance, covering growth in generation capacity, grid modernization, renewable energy integration, advancements in energy storage, and enhanced efficiency measures through the Bureau of Energy Efficiency.

**Rohan/1913 hrs**

**BS EP I 28.11.25**

**INDIA GERMANY**

India and Germany have unequivocally condemned terrorism, in all its forms and manifestations, including cross border terrorism. In the 10th Meeting of the India-Germany Joint Working Group on Counter Terrorism held in New Delhi yesterday, both sides strongly condemned the terrorist

attack in Pahalgam, Jammu and Kashmir. India and Germany also condemned the recent heinous terror incident near the Red Fort, New Delhi on which resulted in the tragic death of innocent civilians.

Both sides exchanged views on the threat assessment in their respective countries and regions and on global challenges. They also discussed respective counter terrorism policies and important topics in the fight against terrorism. These included emerging challenges such as preventing radicalization online, implications of misuse of new and emerging technologies for terrorist purposes, and countering the financing of terrorism.

The two sides also reaffirmed their shared commitment to strengthening cooperation in the multilateral fora such as the United Nations, Global Counter Terrorism Forum, Financial Action Task Force and No Money for Terror Ministerial Conference. Both sides also explored ways to strengthen their Counter Terrorism cooperation and identified areas of future collaboration.

**Suparna/1844 hrs**

**BS** **EP I**
**28.11.25**

**GOVT - ALL PARTY**

The Government has convened an all-party meeting on Sunday ahead of the Winter Session of  Parliament beginning Monday. Parliamentary Affairs Minister Kiren Rijiju will meet the floor leaders of political parties of both the Houses in Parliament in the meeting. During the meeting, the government will seek cooperation from all political parties to ensure the smooth functioning of the Lok Sabha and the Rajya Sabha during the session.  The Winter Session will be held from 1st of of next month to 19th December. During the session, several important legislations are scheduled to be taken up for discussion and passage.

In a social media post, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the government  is approaching Winter Session of Parliament with positivity. Mr Rijiju has  appealed to  the Opposition Parties to fully participate and contribute in the proceedings of both the Houses and help create a vibrant parliamentary system.

**<><>Anand/1940 hrs**

**BS :: CR EP-I 28.11.2025**

**PRASAR BHARTI- FREE DISH**

The Ministry of information and broadcast informed that Prasar Bharati is launching a pilot scheme on DD Free Dish platform, to onboard popular regional language channels on newly upgraded MPEG-4 streams. The Ministry said that the initiative is aimed at endeavouring outreach in unrepresented and under- represented areas is driven by a commitment to bridge gaps in access, opportunity, and awareness through promoting regional languages apart from other activities. The Ministry highlighted that initiative prioritises regional channels in Kannada,Tamil, Telugu, Malayalam, Bangla, Assamese and Odiya, especially those currently underrepresented on the platform. Regional news channels will receive preference, and slots will be allotted free of cost till 31 March of next year. Prasar Bharati said the scheme reinforces its commitment to promote regional languages and expand equitable media access across the country.

**<><>ROHAN/2022 HRS**

**BS EP-I 28.11.2025**

**EVE. IMD- WEATHER**

India Meteorological Department (IMD) said that Cyclone Ditwah is very likely to move north-northwest wards across Sri Lanka coast and adjoining southwest Bay of Bengal and reach over southwest Bay of Bengal near North Tamil Nadu, Puducherry and adjoining south Andhra Pradesh coasts by early morning of Sunday. In the wake of the cyclone, fishermen are advised not to venture into coastal areas of Tamil Nadu, Puducherry, South Andhra Pradesh and Sri Lanka coasts till 1st of next month. Talking exclusively to Akashvani News, senior IMD scientist RK Jenamani, said that Cyclonic Storm over coastal Sri Lanka and adjoining southwest Bay of Bengal moved slowly northwards with the speed of 3 kmph during the past 6 hours.

**BYTE- JENAMANI (IN GNR MAIL)**

The Met department has issued a red alert for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Tamil Nadu, Puducherry and Karaikal tomorrow. Meanwhile, heavy rainfall is likely to prevail over Kerala and Mahe. IMD has also predicted thunderstorms accompanied with lightning and gusty winds in Andaman and Nicobar Islands tomorrow. The weather agency forecast conditions of fog at isolated places over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh and Odisha.

Meanwhile, the air quality in Delhi-NCR continues to remain very poor. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the region was recorded at 363 as of 8 PM today. In view of the deteriorating air quality, the Commission for Air Quality Management has imposed Stage III of the Graded Response Action Plan in the national capital and adjoining areas.

**<><>DRISHTI/NITIKA/2014 HRS**

**BS :: LAXMI** **EP-I**

**28.11.2025**

**IFFI-CLOSING CEREMONY**

The closing ceremony of the 56th edition of the International Film Festival of India has just begun. Nine magical days that celebrated Cinema are culminating in a star studded ceremony tonight.

Chief Minister Pramod Sawant and Minister of State for Information and Broadcasting, Dr L Murugan are attending the grand ceremony along with Festival Director Shekhar Kapoor.

The coveted Golden Peacock Award, the Silver Peacock Award and the ICFT- UNESCO Gandhi Medal will be given to the films. IFFI 2025 saw over 240 films from 81 countries being screened with Japan as the Country of Focus, Spain as partner country and Australia being the spotlight country.

**<>SAIRA/PANAJI/MAIL/1835 HRS.**